పశ్చాత్తాపం

— వింధ్యవాసిని —

సాయంకాలం అయింది అప్పుడే కొద్దిగా జల్లు పడి ఆగి, మళ్ళీ నీరెండ పొడ కనిపిస్తోంది తడిసిన మట్టివాసనతో నిండిన చిరుగాలులతో వాతావరణం ఆహ్లాదకరంగా ఉంది

అలంకరణకి ఆఖరి మెరుగులు దిద్దుకుంటున్న మీరా ఇంటి ముందర కారు హారన్ చప్పుడు వినిపించటంతో కిటికీలోంచి బయటికి చూసింది

అప్పటికే మాలి వెళ్ళి గేటు తెరవటం, రవీంద్ర కారుతో లోపలికి రావటం జరిగిపోయాయి "అరే ఇవాళ త్వరగా వచ్చేశారే ఈయన ?" అనుకుంటూ, బొట్టు సరిదిద్దుకుని, పెర్‌ఫ్యూమ్ కొద్దిగా స్ప్రే చేసుకుని, తన గదిలోంచి ఇవతలికి వచ్చింది

అప్పటికి రవీంద్ర వంటమనిషి ఇచ్చిన కాఫీ తాగటం అయింది మీరాని చూడగానే, అతని ముఖంలో ఆశ్చర్యం "అరే నువ్వింట్లోనే ఉన్నావా? పార్టీకి వెళ్ళలేదూ ?"

"ఊహూ, మిసెస్ దేశాయ్ మధ్యాహ్నం ఫోన్ చేసి చెప్పారు దాస్ ప్రకాశ్‌లో పార్టీ హాల్ ఇదే టయింకి ఎవరో ముందే బుక్ చేసుకున్నార్ట లందుకని వీళ్ళు ఆరు నుంచీ ఏడుమ్ఫైకి మార్చుకున్నారుట టయిం"

"అహ, అలాగా" అనేసి తన గదిలోకి వెళ్ళిపోయాడు

అతనలా ముభావంగా వెళ్ళిపోవటం మీరాకి అసంతృప్తిగా వుంది తామిద్దరూ ఇలా సాయంత్రాలు కలుసుకోవటమే అపురూపం ఎందుకంటే అతను మామూలుగా ఆఫీసునుంచీ వచ్చేసరికి ఏ ఏడు గంటలో అవుతుంది అంతవరకూ ఊరికే ఇంట్లో కూర్చోవటం తనకి బోరు తను ఏ లేడీస్ క్లబ్ మీటింగ్‌కో, ఫ్రెండ్ ఇంటికో, పార్టీకో వెళ్ళిపోతుంది రాత్రి తను వచ్చేసరికి బాగా ఆలస్యం అవుతుంది ఒకోరోజు రవీంద్ర భోంచేయకుండా తనకోసం కాచుక్కూచుని ఉంటాడు, ఏవయినా ఆఫీస్ కాయితాలు చూసుకుంటూ ఒకోసారి, ముందే భోంచేసి నిద్రపోయి ఉంటాడు

అతని ఆఫీస్ రూం కమ్ డ్రసింగ్ రూం ఒక్కటే "అప్పుడే ఆఫీస్ కాయితాలు ముందేసుకుని కూర్చున్నాడు కాబోలు ఈయనకీ మధ్య బిజినెస్ పిచ్చి బాగా పట్టుకుంది," అనుకుంటూ గడప దగ్గర వచ్చి నిలుచుంది మీరా

రవీంద్ర ఎక్కడికో వెళ్ళేందుకు తయారు అవుతున్నాడు స్నానంచేసి వచ్చాడు కాబోలు ఒళ్ళు తుడుచుకుని, తెల్లటి పైజమా, లాల్చీ వేసుకున్నాడు తల దువ్వి, కాస్త పౌడరద్దుకుని, తేలికగా ఉండే మామూలు తోలు చెప్పులు వేసుకుని బయలుదేరాడు

హాల్లో సోఫాలో ఫెమినా చూస్తూ కూచుని ఉన్న మీరా, అతనెక్కడికి వెళుతున్నదీ చెపుతాడని చూస్తూ ఉంది తను అడిగితే అతను చెపుతాడని తెలుసు కానీ అడక్కుండానే చెప్పాలనీ, తన్నీ వెంట రమ్మనాలనీ ఉంది రమ్మంటే తన పార్టీ ఒదులుకుని వెళ్ళేదే!

కానీ రవీంద్ర అలాంటిదేం లేకుండా, "నీ కింకా చాలా టయం ఉందేమో కదూ? నేను వెళుతున్నా" అనేసి జవాబు కోసం అయినా చూడకుండా, వెళ్ళి కార్లో కూర్చుని, స్టార్ట్ చేసుకుని వెళ్ళిపోయాడు

రాత్రి మీరా పార్టీనుంచి వచ్చేసరికి తొమ్మిది గంటల ముప్పయి నిమిషాలు అయింది పెద్ద ఆలస్యం ఏమీ కాలేదు కానీ అప్పటికే రవీంద్ర భోంచేసి నిద్రపోతున్నాడు

ఎప్పటిలా ఊరుకోలేకపోయింది రవీంద్రతో ఏమయినా మాట్లాడాలని ఉంది అందుకనే, "రవీ! ఏమిటండీ అప్పుడే నిద్రా ?" అని పలుకరించింది అతన్ని

అతను ఉలిక్కిపడి కళ్ళు తెరుస్తూ, "ఏమిటి ఎంతసేపయింది నువ్వొచ్చి ?" అన్నాడు చిరునవ్వుతో

"ఇప్పుడే" పొడి పొడిగా అంది

"పార్టీ బాగా జరిగిందా ?"

"ఊఁ జరిగింది నువ్వురానందుకు వాళ్ళు చాలా నొచ్చుకున్నారు"

రవీంద్ర ఆఫీస్‌కీ, బిజినెస్‌కీ అవసరం అయిన పార్టీలకు తప్ప, మిగతా వాటికి సాధారణంగా రాడని అందరికీ తెలుసు అందుకని, మామూలుగా ఆ విషయాన్నెవరూ అంతగా పట్టించుకోరు అయితే మీరా మనస్సులో ఉన్నది వేరు ఇవేళ సాయంత్రం తనకు చెప్పకుండా వెళ్ళిన దెక్కడికో తెలుసుకోవాలని కుతూహలం ఆ మాటని నేరుగా అడగటం ఇష్టం లేక, అలా కల్పించి చెప్పింది

రవి మీరా మాటలు అసలు పట్టించుకోని వాడిలా, "నువ్ ఆర్డర్ చేసిన కొత్త డిజయిను నెక్‌లేస్ రేపటికి రెడీ అవుతుందన్నాడు సేఠ్ ఇవాళ ఫోన్‌చేసి కనుక్కున్నాను రేపు సాయంత్రం పట్టుకొస్తాను" అన్నాడు

అంతే! మీరా అసలు విషయం మర్చిపోయింది "రేపు నెక్లెస్ వస్తే, దాన్ని వచ్చే వారం, మిసెస్ నాయుడుగారి అమ్మాయి వెడ్డింగ్ రిసెప్షన్‌కి వేసుకుని వెళ్ళి అందరికీ చూపించాలి" అనుకుంటూ "మొత్తం ఎంత అయిందట ?" అనడిగింది

"పాతికవేలు లవచ్చనుకుంటాను" అంటూ, ఆవలిస్తూ, కళ్ళు మూసుకుని పడుకున్నాడు రవీంద్ర ఇవాళ ఆఫీసులో జరిగన గొడవ, తనకీ, మేనేజర్ రామభద్రంకీ వచ్చిన తగాదా, చివరికది అతన్ని ఉద్యోగంలోంచి తీసేసేదాకా వెళ్ళిన వైనం అన్నీ ఆమెకు చెప్పాలని ఉంది రవీంద్రకి కానీ మీరాకిలాంటి విషయాల్లో అంత ఆసక్తి ఉండదు అందుకే నిశ్శబ్దంగా నిద్ర కుపక్రమించాడు

ఒకప్పుడు అయిదేళ్ళ క్రితం తమకు కొత్తగా పెళ్ళయినరోజుల్లో, తను ఏ ట్రాష్ మాట్లాడినా, ఆమెకు ఆసక్తికరంగానే ఉండేది కానీ, ఇప్పుడు అట్లాకాదు అప్పుడు తను మామూలు గుమాస్తాగా ఉండే రోజుల్లో, ఆమె తన భార్యా, స్నేహితురాలు, ప్రేయసి, అన్నీను ఇప్పుడు ఊహూ ఆమె తప్పేంలేదు ఈ సంపాదన, ఆస్తి, అంతస్తు ఇవే ఇద్దరిమధ్యా దూరాన్ని పెంచుతున్నాయి రవి ఆలోచనలతోనే నిద్రపోయాడు అతని పక్కనే ఆనుకుని పడుకున్న మీరా నిద్ర నిండా నెక్‌లేస్ వేసుకున్న కలలే

*   *   *

మహిళా మండలి వారంతా కలిసి వేసుకున్న మూడురోజుల విహారయాత్ర ముగించుకుని ఇల్లు చేరుకుంది మీరా

రవీంద్ర ఇంట్లో లేడు కాఫీ తాగి స్నానం చేసి ట్రిమ్‌గా తయారయింది మీరా మూడు రోజులయి వదిలి వెళ్ళినందుకేమో భర్తని చూడాలనీ, మాట్లాడాలనీ ఉంది కానీ అతనేమో ఇంకా రానే లేదు పోనీ ఫోనయినా చేద్దామని డయల్ చేసింది

"అయ్యగారు ఆఫీసు వదిలి గంటన్నర అయిందమ్మగారూ!" అని జవాబొచ్చింది

మొదట ఏమీ అర్థంకాలేదు మీరాకి తరువాత వంటమనిషిని పిలిచి అడిగింది, "అయ్యగారు రాలేదా ?" అని

"మీరు రాకముందే వచ్చి మళ్ళీ బయటికి వెళ్ళారమ్మా" అన్నాడు అతను

ఉక్రోషంతో మీరా ముఖం కందిపోయింది 'హు! తను ఇవాళ వస్తుందని తెలిసీ, ఇంటికి వొచ్చి, మళ్ళీ బయటికి వెళ్ళిపోయాడని తెలిసి మండిపోయింది మీరా ఎంత నిర్లక్ష్యం ? అతని దృష్టిలో తనకున్న విలువ ఇదేనా ?'

ఆవేళ మొదటిసారి, ఒక కొత్త అనుమానం కలిగింది మీరాకి అతను తననింత పట్టించుకోకుండా వెళ్ళాడంటే, అవతల అతను కలుసుకోబోయిన వ్యక్తి ఎవరు అయి ఉంటారు ? తనకి తెలీకుండా కొత్తగా అతనికే ఆడస్నేహితులయినా ఏర్పడ్డారేమో! ఏమో ఎలా తెలుసుకోవటం ? అడిగితే మాత్రం ఇలాంటి విషయాల్లో నిజం చెబుతారా ?

అయినా రవీంద్ర అలాంటి వాడు కాదు బహుశా ఏదో ముఖ్యమయిన పనిమీదే వెళ్ళి ఉండాలి అనుకుంటూ, ఉసూరుమని, సోఫాలోనే పడుకుని నిద్రపోయింది మీరా

రాత్రి రవీంద్ర వొచ్చి, "అన్నం తిందువులే మీరా!" అని లేపితే లేచింది అతను తెల్లని పైజమా, లాల్చీ వేసుకుని ఉన్నాడు దగ్గర్నుంచీ సన్నజాజుల పరిమళం వస్తోంది ఎక్కడిదీ సువాసన అని అనుమానంగా చూస్తున్న మీరా చేతిలో, సన్నజాజుల మాల కట్టిన పొట్లం పెట్టి, "నీ కిష్టమని తెచ్చాను" అన్నాడు రవీంద్ర చిరునవ్వుతో

"బాగా జరిగిందా ట్రిప్" అని అడిగాడు మీరాని

చెదిరిపోయిన జుట్టుని సవరించుకుందుకయినా ఓపిక లేనిదానిలా అలాగే పూవులు తల్లో తురిమేసు

కుంది మీరా, "మీరు భోంచేశారా ?" అని అడుగుతూ

"ఉహు ఇప్పుడే నే వచ్చింది"

* * *

ప్రయాణపు బడలిక తీర్చుకుందుకు మీరా ఒక రోజంతా ఎక్కడికీ వెళ్ళకుండా విశ్రాంతి తీసుకుంది పొద్దున్న టిఫిన్ తిని ఒక నిద్ర, మధ్యాన్నం భోంచేసి మరో నిద్ర తీసింది ఫోన్ మోగిన శబ్దానికి నిద్ర లేచింది

"హలో మీరా! ఏమిటే ఇంకా రెస్టేనా ? ఇవాళ రాలేనంటావా ?" అని అడుగుతోంది, మిస్ వహీదా ఫోన్లో ఈ అమ్మాయి ఒక వయోజన విద్యా కేంద్రం నడుపుతోంది. మీరా అక్కడ వారాని కొక్కసారి వచ్చి పాఠాలు చెప్పేలా బలవంతంమీద మీరాతో ఒప్పించుకుంది. ఇందులో తనకేమీ ఆసక్తి లేకపోయినా మొక్కుబడి చెల్లించుకుందుకు వెళ్ళి వస్తూ ఉంటుంది మీరా.

"సారీ వహీదా, ఏమీ అనుకోకు వచ్చే వారం తప్పకుండా వస్తాను అదుగో మావారు కూడా వొచ్చేశారు" అంటూ ఫోన్ పెట్టేసింది వహీదా ఫోన్లో సంభాషణ అంటూ ఆరంభించిందంటే, ఒక పట్టాన వదలదు అందుకని తనే తెగేసి ఫోన్ పెట్టేసింది మీరా

మీరా మాటవరసకి అన్నా, అదే క్షణంలో రవీంద్ర రావటంకూడా జరిగింది

అతను బాగా అలసటగా కనిపిస్తున్నాడు

అయినా మామూలుగా నవ్వుతూ, "బాగా రెస్ట్ తీసుకున్నావా ?" అనడిగాడు

మీరాకి ఈవేళ ఎలాగయినా కాస్సేపు రవీంద్రతో కలిసి గడపాలని ఉంది అందుకనే, "బయటికి వెళ్ళే పనేమయినా ఉందా ?" అని అడిగింది అతన్ని

"ఏం చీరలేమయినా కొనాలా ?"

"ఉహూ లేదు"

"మరి"

"ఊరికేనా "

రవీంద్ర ఇంకేం రెట్టించకుండా కాఫీతాగి, స్నానం చేసి తయారు అయ్యాడు తెల్లటి ధోవతి, లాల్చీ వేసుకుని ఉన్న అతన్ని చూడగానే, మీరా మనసులోని జ్ఞాపకాల పొరలేవో కదిలినట్లయింది

నిశ్శబ్దంగా బయటికి వెళ్ళిపోతున్న రవీంద్రని చూస్తూ, అసహాయంగా ఉండిపోయింది మీరా

చాలా రోజులుగా గమనిస్తూనే ఉంది తను ఇతనిలా త్వరగా ఇల్లు చేరిన ప్రతీ రోజూ, మళ్ళీ తయారయి, ఎక్కడికో వెళుతున్నాడు ప్రతిసారీ, తను ఇంట్లో ఉన్నా పట్టనట్లు, ఎక్కడికి వెళుతున్నది చెప్పకుండా వెళ్ళిపోతున్నాడు

ఏమిటిది ? ఎందుకిలా జరుగుతోంది ? కొంప దీసి తనకారోజు వచ్చిన అనుమానం నిజం కాదు కదా ?

"ఉహూ ఊరికే వుంటే లాభంలేదు ఇవాళ ఏమయినా అసలు సంగతి తెలుసుకోవాలి" అనుకుంది మీరా

అంతే, ఇక చీర మార్చుకోవాలని, చెప్పులేసు కోవాలని కూడా గుర్తులేకుండా పిచ్చిదానిలా వీధిలోకి పరుగెత్తింది కనిపించిన ఆటోలో కూచుని, అల్లంత దూరాన వెళుతున్న రవీంద్ర కారుని వెంబడించ మన్నది డ్రైవర్ మంచివాడు లాగే ఉన్నాడు ఎక్కువగా ఏమీ ప్రశ్నలు వేయకుండా ఆటో ముందుకు దూకించాడు.

కారు ఏ సందు గొందుల్లోనో దూరి ఆఫీసులో పనిచేసే ఏ ఆడగుమాస్తా ఇంటికో వెళ తుందనుకున్న మీరా అంచనా తల క్రిందులయింది

కారు సాఫీగా ఉన్న మెయిన్ రోడ్లలో వెళుతూంది నమ్మలేనట్లుగా, ఆత్రుతగా చూస్తున్న మీరా, కారు పబ్లిక్ గార్డన్స్ ముందు ఆగట గమనించింది "ఉహూ, ప్రతీరోజూ ఇక్కడ ఎవరో కలుసుకుంటాడన్నమాట' అనుకుంటూ ఆట ఆపించి ఛార్జీ చెల్లించింది

ఆటో దిగి కింద నడుస్తూ ఉంటేగానీ గుర్తు రాలేదు, మీరాకి చెప్పులు వేసుకురావటం మరిచాన పాదాలు కనిపించకుండా, చీర కుచ్చిళ్ళు కొద్ది

ందికి లొక్కుంటూ అటూ ఇటూ చూసి గార్డన్స్
ెపలికి నడిచింది

అంత దూరాన తలవంచుకుని నిదానంగా డుస్తూ వెళుతున్న రవీంద్ర కనిపించాడు వడివడిగా డుగులు వేస్తూ అతన్ని వెంబడించి వెళ్ళింది మీరా

జన సమ్మర్దానికి కొంచెం దూరంగా ఓ చెట్టు గ్గర ఒక్కడే కూచున్నాడు రవీంద్ర

'ఓహో! ఇక్కడికి వస్తుంది కాబోలు, ివిడెవరో ' అనుకుంటూ అతని వెనుకవైపు రుగున నిలుచుంది మీరా

ఆమె తలలో అగ్నిపర్వతాలేవో పగులు న్నట్లుగా ఉంది ఊపిరి పీల్చటం కూడా మరచిన ిలా, చూస్తూ నిలుచుంది మీరా

అయిదు, పది, పదిహేను నిమిషాలు గడిచాయి వ్వరూ రాలేదు రవీంద్ర కూడా, ఎవరి కోసమో మరుచూస్తున్న వాడిలా, టయిం చూసుకోవటం, టూ ఇటూ తల తిప్పి చూడటం ఏమీ చేయటం దు తనంతట తాను చెట్టుమొదలుకు చేరగిలబడి, శ్రమిస్తున్నట్లుగా కూర్చుని ఉన్నాడు

'ఎందుకు ఎందుకిలా అయింది?' అని లోచిస్తోంది మీరా తనమీద అతనికున్న ప్రేమంతా మయింది? తను ఏం చేసిందని ఇలా తన్ను దూరం సి తను దూరంగా వెళ్ళిపోతున్నాడు? అని తన్ని నే ప్రశ్నించుకుంటోంది

కాస్సేపటికి నిలుచోలేక అక్కడే అలాగే గార్చుంది

మెల్లగా చిరుచీకట్లు అలముకుంటున్నాయి క్కసారిగా అంతటా దీపాలువెలిగాయి అప్పడే తమ మ గూళ్ళు చేరుకున్న రకరకాల పక్షుల శబ్దాలు తప్ప, రే శబ్దం వినిపించటం లేదు జన సమ్మర్దానికి డంగా కూర్చోవటం వల్లనేమో, పల్లీల కుర్రాళ్ల కలుగానీ, దీపాల వెలుతురుగానీ అంతగా ఇటు పు రావటం లేదు

క్షణాలు నిముషాలు, నిముషాలు గంటలు అయి ర్లిపోతున్నాయి మీరా చేతికి వాచీ లేదు టయిం ంతయిందో తెలీదు సాయంత్రం కొద్దిగా పట్టిన బ్బు తొలిగి చందమామ కనిపిస్తున్నాడు

రవీంద్ర లేచి నిలుచుని ఒళ్ళు విరుచుకున్నాడు

డెమోక్రసీ

గంటల ముల్లు
నిమిషాల ముల్లును
శాసిస్తుంది
నిమిషాల ముల్లు
సెకన్ల ముల్లును
బెదిరిస్తుంది
సెకన్ల ముల్లు
ఆలోచన విడిచి
పరుగో పరుగు,
డెమోక్రసీ అంటే
అంతే మరి

— ఎస్. మునిసుందరం

పశ్చాత్తాపం

బయలుదేరబోతున్నవాడిలా, లాల్చీకి అంటుకున్న గడ్డి దులుపుకుని, ధోవతి కుచ్చులు సరిదిద్దుకుని, పక్కగా విడిచి ఉంచుకున్న చెప్పులేసుకున్నాడు

మీరా ఇంక ఆగలేకపోయింది ''రవీ!'' అని పిలుస్తూ పరుగెత్తి వెళ్ళింది

ఆ సమయంలో, అక్కడ, ఆ స్థితిలో కనిపించిన మీరాని చూడగానే ఆశ్చర్యంతో రవి నోట మాట రాలేదు

''మీరా, ఏమిటిది? ఇక్కడ ''

''మీ వెంబడే వచ్చాను ''

''ఎందుకు? వస్తానని అడిగితే కార్లో తీసుకొచ్చేవాణ్ణిగా?''

''మీరు నాకు చెప్పకుండా రోజూ ఎక్కడికి వెళుతున్నారో, ఎవరిని కలుసుకుంటారో చూద్దామని ''

''పిచ్చి మీరా! నీకు తెలీని స్నేహితులు నాకెవరున్నారు? మనుషులకి దూరంగా ఇలా ఒంటరిగా ఈ చల్లని వాతావరణంలో కాస్సేపు గడిపితే సేద దీరినట్లుంటుంది మనసులో ఉన్న టెన్షన్ అంతా తగ్గి, ప్రశాంతత దొరికినట్లుంటుంది అందుకే ఇట్లా రావటం, అంతేనోయ్!''

అతని ఒకొక్క మాట ఒక్కొక్క ముల్లులా పొడుస్తున్నట్లుంది మీరాని 'తప్పంతా నీదే! నీదే!' అని ఆమె అంతరంగం గోల చేస్తోంది

కుప్పగా అతని పాదాల దగ్గర కూలిపోతూ, ''రవీ నన్ను క్షమించరూ?'' అని పదే పదే అంటోంది మీరా

''ఏయ్ మీరా! ఏమిటిది? ఎందుకేడుస్తున్నావ్? నీది తప్పని ఎవరన్నారు? అసలిప్పుడేమయిందని '' అంటూ తనూ క్రింద చతికిలబడ్డాడు రవీంద్ర

మీరా ఇంకా ఏడుస్తూనే వుంది దాన్ని రవీంద్ర మరోలా అర్థం చేసుకున్నాడు ''నా మాటలు నువ్వు నమ్మటంలేదు కదూ? నిజం మీరా! నువ్వుకాకుండా, నీకు తెలియకుండా, నాకు స్నేహితులు, ఆత్మీయులు ఎవ్వరూ లేరు'' అనునయంగా అన్నాడు

''ఉహూ అది కాదు రవీ! నువ్విలా మనశ్శాంతి కోసం ఇల్లు వదిలి పార్కులవెంట తిరిగి ఒంటరిగా బాధ పడటానికి కారణం నేనే కాదూ?''

''ఛ! అదేం కాదు ఈ సమస్య ఇంతే మీరా! ఆస్తి, అంతస్థులు అన్నవి ఏర్పడిన తర్వాత, మనుషులు, ఆత్మీయులయినా సరే, ఒకరి నుండి ఒకరు దూరం కావటం తప్పదు ''

''ఉహూ మీరు చెప్పింది సరికాదు మనసంటూ వుంటే మార్గం ఉండి తీరుతుంది నాకు తెలుసు మారిపోయింది నేనే డబ్బు పిచ్చితో నా కళ్లు మూసుకుపోయాయి, ఇన్నాళ్లూ నన్ను క్షమించరూ? మళ్ళీ మనం మునుపటిలా, మీరు చిన్న ఉద్యోగం చేస్తూ, ప్రతీరోజూ పావలా పూలు తెచ్చి నా తల్లో తురిమే రోజుల్లోలా ఉందామండీ!'' అని అడుగుతున్న మీరాని చూస్తుంటే, ఆమె నలాగే ఎత్తుకుని, గాలిలో తేలిపోవాలన్పించింది రవీంద్రకి

''ఏయ్ పిచ్చీ! ఏమిటిది, చెప్పులు కూడా వేసుకోకుండా వొచ్చేశావా? పద, నిన్నిలాగే ఎత్తుకుని వెళ్ళి కార్లో కూచోబెడతాను'' అంటూ ఆమె నలాగే గుండెలకి హత్తుకున్నాడు రవీంద్ర ★


పూర్తి సాంకేతిక పరిజ్ఞానం కలిగిన
సంతోష్®
ట్రాన్సిస్టర్లు, టేప్ రికార్డర్లు, టు-ఇన్-వన్‌లు
మరియు స్టీరియోలు
డిస్ట్రిబ్యూటర్స్. రంగా & కో గుంటూరు-3
అన్నపూర్ణ థియేటర్ ప్రక్కన విజయవాడ
SIVAJI
SCREENO ARTS